మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 24 మార్చి 2025
పేజీలు : 8

# పలు గ్రామాలలో వడగండ్ల వాన

నవాబుపేట్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కారూర్,ఇప్పటూర్,లోకిరేవు గ్రామాలలో ఆదివారం వడగండ్ల వాన కురిసింది.ఒక్కసారిగా వేడి వాతావరణం కాస్త తగ్గింది.కారూరులో భారీ వడగండ్ల వాన కురిసింది.ఈవడగండ్ల వానకు వరి,మొక్కజొన్న,మామిడి తోటలకు,నష్టం వాటిల్లుతుందని రైతులంటున్నారు.



# వచ్చే నెల 2 నుంచి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

## - సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి



మహబూబ్ నగర్,మేజర్ న్యూస్: ఏఐసీసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జైబాపు, జైభీమ్, జైసంవిదాన్ అభియాన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా చేపట్టనున్నట్లు సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, అన్నం శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జైబావు, జైభీమ్, జైసంవిదాన్ అభియాన్ రాష్ట్రస్థాయి సన్నాహక సమావేశాన్ని ఇటీవలే నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాల సన్నాహక సమావేశాలు జరుగుతున్నాయని, ఈనెల 28లోపు మండలస్థాయిలో కూడా నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ ఏఐసీసీ అధ్యక్షుడిగా ఎన్నికై వందేళ్లు పూర్తయిందని, రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతున్నదన్నారు. అంబేద్కర్ను పార్లమెంట్లో కేంద్రహోంమంత్రి అమిత్ అత్యంత హీనంగా అవమానపర్చారని అన్నారు. అమిత్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీతోపాటు దేశ ప్రజలందరూ డిమాండ్ చేశారని, కాని ఆయన చేయలేదన్నారు. మహాత్మాగాంధీ. అంబేద్కర్ సిద్ధాంతాలు, రాజ్యాంగ విలువలను కాపాడాలనే ఉద్దేశంతో జై బాపు, జైభీమ్, జైసంవిదాన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఏడాదిపాటు ప్రతి గ్రామాన్ని సందర్శించేలా రాజ్యాంగ పరీరక్షణ పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. వచ్చేనెల 2వ తేదీ నుంచి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం రెండు గ్రామాలు, సాయంత్రం రెండు గ్రామాలు పాదయాత్ర చేపట్టి మహాత్మాగాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలు. రాజ్యాంగ విలువలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్, జైబాపు, జైబీమ్, జై సంవిదాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ సతీష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, సంజీవ్ ముదిరాజ్, ఎన్పి.వెంకటేశ్ , ఏపీ మిథున్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మాజీ మంత్రి



మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:
వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. మహబూబ్ నగర్ మండల పరిధిలోని బొక్కలోని పల్లి, రామచంద్రపూర్, తెలుగు గూడెం, జమిస్తాపూర్ తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నానని వడగండ్ల వానతో తీవ్రంగా నష్టపోయినట్టు మహిళా రైతు జ్యోతి కంటతడి పెట్టుకుంది. ఆమెకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆర్థిక సహాయం అందించారు. వ్యవసాయ అధికారులకు ఫోన్ చేస్తే సెలవులో ఉన్నామని చెప్తున్నారని.. మిగతా 6లో

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజా పాలనలో రైతు సంక్షేమానికి పెద్దపీట
- సబ్సిడీపై రైతులకు స్ప్రిక్లర్‌లు అందజేత
- ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



చిన్నచింతకుంట, మేజర్ న్యూస్,కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే జిఎంఆర్ స్వగృహం దమగ్నాపూర్ లో మండలం లోని దమగ్నాపూర్, అల్లిపూర్, ఉంద్యాల, మద్దూర్, ఏదు లాపూర్ గ్రామాలకు చెందిన 40 మంది రైతులకు జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ ద్వారా 75% సబ్సిడీ పై స్ప్రిక్లర్ల ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు స్ప్రి క్లర్ల తో తక్కువ నీటితో పంటలు పండించుకోవడానికి ఎంతో దోహదపడుతుందన్నారు.వాణిజ్య పంటలపై రైతులు దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.ప్రతి రైతు లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉద్యానవన శాఖ అధికారి శృతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు ఎద్దుల మధుసూదన్ రెడ్డి, ఆత్మలింగం, వజీర్ బాబు, బాలవర్ధన్, గూడూరు శేఖర్, భరత్ కుమార్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల ఆత్మహత్యలు పూర్తిగా నివారించాలి..

- పంటల బీమా పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి
- అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి
- నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు పంపిణీ చేయాలి
- రైతు విభాగం ఆవిర్భావ సమావేశంలో రాచాల యుగంధర్ గౌడ్



వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ : రైతుల ఆత్మహత్యల నివారణకు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసి, రైతుల ఆత్మహత్యలు పూర్తిగా నివారించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ పొలిటికల్ జెఎసి రైతు విభాగం ఆవిర్భావ సమావేశం ఏర్పాటు చేశారు.

రైతు విభాగం రాష్ట్ర కన్వీనరుగా మక్తల్ నియోజకవర్గానికి చెందిన మారమోని పాండురంగ యాదవ్ గారిని రాచాల నియమించారు.

ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ పంటల బీమా పథకాన్ని పటిష్టంగా అమలు చేసి, అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు వెంటనే రైతు పరిహారం చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు.

జిల్లాల వారీగా నష్టపోయిన రైతుల వివరాలు సేకరించాలని, నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు పంపిణీ చేయాలని కోరారు

రైతులు పండించిన పంటకు తామే రేటు నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని, అప్పుడే రైతులకు ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు.

నూతన కన్వీనర్ పాండురంగ యాదవ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో రాష్ట్ర కన్వీనరుగా నియమించిన రాచాల యుగంధర్ గౌడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా కమిటీలు వేసి రైతుల పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు గూడుషా, తిరుపతయ్య, శివన్న, నాగన్న, కుమ్మరి తిరుపతయ్య, వెంకటయ్య, రాజు, తిరుమలేశ్, శివ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాటం

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



పాలమూరు మేజర్ న్యూస్: విద్యార్థి యువతకు స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలు, శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాటం చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్,ప్రశాంత్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలో ని క్లాక్ టవర్, బస్టాండ్, భగత్ సింగ్ విగ్రహం బ్యాండ్ మేళ, వందలాదిమంది విద్యార్థుల ఆటపాటలు, నినాదాలతో భారీ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎంవీఎస్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటయ్య ( పరిమల్), సుశ్రుత ప్రజా వైద్యశాల డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నందు,శ్రీనాథ్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



మిడ్జిల్ మేజర్ న్యూస్: పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న జామ మజీదే హుసేని లో ముస్లిం సోదరులకు మజీద్ కమిటీ సదర్ సాబ్ యండి జహంగీర్ ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అంతకుముందు ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినందుకు సదర్ యండి జహంగీర్ సాబ్ కు ముస్లిం సోదరులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ నాయకులు మాజీ యం.పి.టి.సి గౌస్ , కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్స్ నాయకులు జహీర్ ,ఇమామ్ ఇర్ఫాన్ మౌలానా ,మొజాం సాబ్ మహబూబ్, అబ్దుల్ నబీ ,హకీం పాషా ,మాజర్ పాషా ,ఖాజా నిరంజన్ ,సిరాజుద్దీన్,జహంగీర్ ,మహబూబ్ ,సిద్దిక,ఉస్మాన్,మతీన్, అలీ ,రహీమ్,వసీం ,ఖజు ,వలీ ,నజీర్,సమీర్ , తదితరులు పాల్గొన్నారు.

## షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతి



టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కే రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేష్ ఆధ్వర్యంలో శెట్టి కాంప్లెక్స్ దారిలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం ఆ సంఘం కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులు దేశ స్వాతంత్రం కోసం, పరాయి పాలన అంతం కోసం తమ ప్రాణాలను అర్పించి దేశ యువతకు స్వేచ్ఛ, స్వాతంత్రంగా బతకడమే అంతిమ లక్ష్యంగా పనిచేయాలని చాటిచెప్పారని కొనియాడారు.జిల్లా ఉపాధ్యక్షులు పి ఉమాదేవి, జిల్లా కార్యదర్శులు హేమంత్, కిష్ట్య నాయక్,జయంతి, శివరాజ్, రాములు, శంకర్ నాయక్, వేణుగోపాల్ వర్మ, ఎం శ్రీనివాస్, వెంకటయ్య,ఖలీల్, రాఘవాచారి, సతీష్,వామన్ కుమార్ శ్రీదేవి వెంకటేష్,వెంకటేష్,ఖాజామైనొద్దీన్, సుభాష్ పాల్గొన్నారు.

## విద్య విజ్ఞానపు విలువలను పెంచుతుంది




దామరగిద్ద మేజర్ న్యూస్ :మండల పరిధిలోని వితలాపూర్ గ్రామంలో 2007- 08 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాట్లాడుతు వారి జీవిత విశేషాలను పంచుకున్నారు. నాడు వాళ్ళ గురువులతో ఉన్న అనుబంధం నెమరేసుకున్నారు.కార్యక్రమాన్ని ఆధ్యంతం ఆటపాటలతో కొనసాగించడం జరిగింది.దాదాపుగా 17 సంవత్సరాల తరువాత అందరు ఒకే దగ్గర కలుసుకుని గత మధుర స్మృతులను గుర్తుచేసుకోవడం జరిగిందన్నారు.రేపటి భవిష్యత్తు నిర్మించే ది, నిర్ణయించేది విద్యార్థులేనని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగమే పరమావధి కాదని వివిధ రంగాల్లో స్థిరపడి,నలుగురికి ఉపాధి కల్పించాలని ఆ దిశగా కూడా ఎదగాలని తెలిపారు.ఇందులో ప్రభుత్వ,ప్రైవేటు రంగాల్లో స్థిరపడిన వారున్నారని,అంతే కాకుండా వ్యవసాయ రంగంలో కూడా కొనసాగడం గొప్ప గానే ఉందన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమనాథ్,కృష్ణయ్య,గోవిందు,మధు,నరేందర్,అటేండర్ చెన్నప్ప,పూర్వ విద్యార్థులు భరత్ కుమార్, రాజు,సంధ్య, అశ్విని,సంగీత, రాధిక,మల్లేశ్వరి, అనురాధ, రాంచందర్,మోహన్ రెడ్డి, నరసింహ చారి,అంజి, జగదీశ్,భీంషన్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన ఉపాధ్యాయుడు డి. వెంకటేష్



మక్తల్ మేజర్ న్యూస్ మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో రంజాన్ మాసం సందర్భంగా స్థానిక ఉపాధ్యాయుడు డి. వెంకటేష్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని ముస్లిం పెద్దలు, యువకులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా డి. వెంకటేష్ మాట్లాడుతూ... రంజాన్ మాసం ప్రాముఖ్యతను వివరించారు. ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దానధర్మాలు చేయడం ద్వారా ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని అన్నారు. అలాగే, అందరూ సోదరభావంతో మెలగాలని, ఒకరికొకరు సహాయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు ఇలా కలిసి మెలసి ఉండడం వలన గ్రామంలో శాంతి నెలకొంటుందని ఆయన అన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు డి. వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ఈ కార్యక్రమాలు గ్రామంలోని అన్ని వర్గాల మధ్య సత్సంబంధాలు పెంపొందించడానికి దోహదపడతాయని వారు అన్నారు. ఇఫ్తార్ విందులో షఫీ, చాంద్ పాషా, మౌలాలి, నబిసాబ్, ఖాసీం అలీ, ఫయాజ్, జాయినొద్దీన్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు



చారకొండ: మేజర్ న్యూస్ (మార్చి 23 ) భగత్ సింగ్ ఆశయాలను ఆలోచనలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు తీసుకెళ్లాలనిసీపీఐ జిల్లా సమితి సభ్యుడు డాక్టర్ చిలివేరు శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా శ్రీనివాసులు, ప్రేమ్ కుమార్ లు మాట్లాడుతూ యువత ఉపాధిలేక ఆత్మహత్యలు చేసుకొంటున్నారని ఆత్మహత్యలు ఆపాలంటే భగత్ సింగ్ గ్యారెంటీ ఎంప్లాయిమెంట్ తక్షణమే పార్లమెంట్లో అమోదించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలను తోణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయకుంటే సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో చారకొండ, వంగూరు మండలాల సీపీఐ కార్యదర్శులు ఏసారపు ఆశోక్ గౌడ్, జాజాల శ్రీను, డాక్టర్ హరినాద్ రాజ్, డాక్టర్ చిలివేరు సత్యం, వీరబొమ్మ శ్రీనివాసులు, రేజింతల నర్సింహ, పార్థసారథి, దశరథం గౌడ్, గుండె ముత్యాలు గౌడ్, సత్తార్, లక్ష్మయ్య, పల్చ వెంకటయ్య గౌడ్, ఎం. నర్సింహ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన రక్తదాన శిబిరం



మక్తల్ మేజర్ న్యూస్ సినీ నటుడు గ్లోబల్ స్టార్ రాంచరణ్ జన్మదినం (మార్చ్ 27 ) పురస్కరించుకొని ముందస్తుగా రాంచరణ్ టీమ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుబంధంతో మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రి లో డా.మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం విజయవంతమైంది.

ఇందులో భాగంగా మెగా అభిమానులు, సామాజిక స్పృహ కలిగిన యువకులు అధిక సంఖ్యలో పాల్గోని రక్త దానం చేశారు. దాదాపు 50 మందికి పైగా రక్తదానం చేశారని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమం లో స్థానిక ఆసుపత్రి వైద్యులు రాజేష్ గౌడ్ ,రాజు,హన్మంతు, బాల్ రెడ్డి,రామన్న గౌడ్, భీమేష్, శ్రీను, లోకేష్, శ్యామ్,వెంకటేష్, చెన్నయ్య గౌడ్, రవి, గోవింద్, శివప్రసాద్ రెడ్డి,అరవింద్ ,అంజి,మెగా అభిమానులు, వివిధ పార్టీ రాజకీయ నాయకులు, పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం భూముల పరిశీలన



మఖ్తల్ మేజర్ న్యూస్ పట్టణ శివారులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం గోలపల్లి శివారుతోపాటు.. కర్ని రోడ్ లోని స్టేజ్ 2 పంప్ హౌస్ పరిసరాల్లో ఉన్న ప్రభుత్వ భూములను ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పరిశీలించారు. దాదాపు 200 కోట్ల రూపాయలతో చేపట్టనున్న ఇంటిగ్రెటెడ్ స్కూల్ నిర్మాణాన్ని అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు తహసిల్దార్ సతీష్, ఏఈ నాగశివ, నేతలు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్ , ఎ.రవికుమార్, కావలి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

**PUBLIC NOTICE ON MISSING OF ORIGINAL DOCUMENT**

This is to inform that the general public that Smt. **S.Rajamani W/o. Narshimulu,** Age 48 years, R/o. H.No. 3-54 Gaddegudem Village, Devarakadra Mandal, Mahabubnagar District has approached the bank for financial assistance by mortgaging his bellow mentioned property informed the bank the original link document no. **6471/1989** which are link document to his title deed pertaining the said property are missing and the said of property is free foam encumbrance. If anybody got any right over the said property or objections for sanction of loan to him on the security of said property, they may give their objections within one week from today in case, no such objections are received the request of Smt. S.Rajamani for sanction of loan one the security of below property will be considered by treating that there are no objections or third party claims over the said property. If anybody got custody of above said original link document, the same may be return to him.

**Schedule for property**

Residential home bearing no. 27-130/1,New No. 29-126/7/1, Sy.No.48 an extent of 41 sq.yds situated at village sailguda, Malkajgiri Municipality, Vallabhanagar Revenue Mandal, Medchal -Malkajgiri District and bounded as follows: **East:** Open to Sky **West:** Common Passage **North:** Common Staircase & G -1 **South:** Open to Sky

**G. RAMESH, ADVOCATE,**
**Olx. Flat No. 104, Uday Krishna Enclave,**
**East Anand Bagh, Malkajgir ,**
**Secunderabad-500 047. Cell: 9392449959**

Date 23-03-2025

# షహీద్ భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి : డివైఎఫ్ఐ






అచ్చంపేట మేజర్ న్యూస్ :భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ అచ్చంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో ఆదివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట ఆశ్రమ పాఠశాల మరియు సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ0 సైదులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అచ్చంపేట ఆశ్రమ పాఠశాల హెచ్ఎం లింగస్వామి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం వారు మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్ననాటి నుండే ఆంగ్లేయుల పరిపాలన వారి దోపిడీ విధానం పరదేశ పాలకుల పెత్తనం పై తిరుగుబాటు చేశాడని, కేవలం 23 సంవత్సరాల వయసులో దేశం కోసం ప్రాణాలు లెక్కచేయకుండా ఆయన సహచరులైనటువంటి రాజగురు సుఖదేవులతో పాటు దేశ స్వతంత్రం కోసం ఉరికంభం ఎక్కిన సమరసిల పోరాటయోధుడని అన్నారు. 1907లో సర్దార్ కిషన్ సింగ్ విద్యావతి దంపతులకు జన్మించిన భగత్ సింగ్ వారి బంధువులు కుటుంబ సభ్యులు అంతా దేశ విముక్తి పోరాటంలో ఉన్నారని వారి స్ఫూర్తితో 11 ఏళ్ల వయసునుండే స్వతంత్ర పోరాటంలో పాల్గొనటమే కాకుండా అనేక రచనలు చేశాడని, ఆయన రాసిన వ్యాసాలు ప్రజలను కదిలించాయని తెలిపాడు. ఈనాడు ఆయన చరిత్రను కనుమరుగు చేయటం కోసం పుస్తకాలలో పాఠ్యాంశాల నుండి తొలగించడం ప్రభుత్వ కార్యాలయంలో ఫోటోలు తీసివేయడం చూస్తే బాధ కలుగుతుందని ఆయన పోరాట స్ఫూర్తిని నేటి యువత అర్థం చేసుకుని దేశం కోసం దేశ ప్రజల కోసం తమ వంతు కృషి చేయాల్సినటువంటి అవసరం ఉన్నదని ఆనాడు స్వాతంత్రం కోసం జాతీయ మతం కులం ప్రాంతం అని తేడా లేకుండా పోరాడారని గుర్తు చేశారు. భగత్ సింగ్ విగ్రహాన్ని పార్లమెంట్లో ఏర్పాటు చేయాలి అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు రంజిత్,కార్యదర్శి మహేష్ మరియు మాజీ విద్యార్థి సంఘ నాయకులు భారత్ నాయకులు రాజు, రవి, సాయి, సంజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నేహితుడికి ఆర్థిక సహాయం చేసి ఉదారత చాటుకున్న పూర్వ విద్యార్థులు



లింగాల, మేజర్ న్యూస్:స్నేహితుడికి ఆపద వస్తే ఆర్థిక సహాయం అందించి ఉదారత చాటుకున్నారు పూర్వ విద్యార్థులు. ఇటీవల మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ సిరాజ్ ఖాన్ గుండె నొప్పికి గురి కావడంతో కుటుంబ సభ్యులు ఎన్నో ఇబ్బందులు పడుతూ అప్పు చేసి ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించడంతో కోరుకున్నాడు. ఇది తెలుసుకున్న లింగాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994-95 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా కలిసి ప్రోగు చేసిన 58 వేల రూపాయలను ఆదివారం స్నేహితుడు సిరాజ్ ఖాన్ కు అందజేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. తమతో పాటు పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితుల కుటుంబాల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామని ఎవరికైనా ఆపద కలిగితే తమంత ఐక్యంగా నిలిచి సేవా దృక్పథంతో సహకార అందించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు 1994 -95 విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు వెల్లడించారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను విస్తృతపరిచి నిరుపేద పిల్లలను విద్యాపరంగా చేయూత అందించనున్నట్లు తెలిపారు.

# యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధంపర్వతాలు



నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ దేశంలో యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు అన్నారుదేశంలోనరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే యువతకుసంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలుఊడగొడుతున్నారని పరిశ్రమలు మూత పడుతున్నాయని యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఉద్యమం చేయాలని వారు అన్నారు. భగత్ సింగ్ రాజు గురు సుఖదేవులు ఈ దేశ స్వతంత్రం కోసం నవ్వుతూ ఉరి కంభం ఎక్కారని అన్నారు. ఈ దేశంలో బ్రిటిష్ వాళ్ళు 200 సంవత్సరాలు సహజ వనరులు సంపద దోచుకెళుతుంటే ఈ దేశంలో ఉండే సామాన్యులకు విముక్తి కలగాలని ఉద్యమం చేసినా మహా గొప్ప యోధుడు భగత్ సింగ్ అని కొనియాడారు. భగత్ సింగ్ ఏ కలలు కన్నారు దానికి విరుద్ధంగానే పాలకులు పాలిస్తున్నారని పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారని ఈ దేశ ప్రజలకు ఇంకా స్వతంత్ర ఫలాలు అందడం లేదని కూడుగూడు లేని కోట్లాదిమంది ఆకలి చావులుసంభవిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారుఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం సిపిఎం పార్టీ నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని ప్రజా పోరాటంలో మమేకమై రాబోయే కాలంలో సామాన్య ప్రజలు కదిలి రావాలని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను విస్మరిస్తూ పాలన కొనసాగిస్తున్నారని హామీల అమలుకై ఉద్యమం చేయాలని యువతను వారు అన్నారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు ,కందికొండ గీత ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య సిపిఎం సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ యాదయ్య డివైఎఫ్ఐ జిల్లా నాయకులు నాగపూర్ మధు సిపిఎం వెంకటేష్ రవి కుర్మయ్య వెంకటయ్య రాజు కృష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకేసారి రెండు మోకాలి కీళ్ల మార్పిడి చికిత్స విజయవంతం



నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:లి పట్టణంలోని పి ఎస్ సునంద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆదివారం మేనేజింగ్ డైరెక్టర్ డా. ప్రసాద్ శెట్టి,డా.దీపికా శెట్టి వారి వైద్య బృందం మోకాలి కీళ్ల మార్పిడి చికిత్స ను విజయవంతం చేసారు. వివరాల్లోకి వెళితే కొల్లాపూర్ కు చెందిన మాణిక్యమ్మ (65) సంవత్సరాల వృద్దురాలు గత కొన్ని రోజులుగా తీవ్రమైన మోకాలి నొప్పులతో భాదపడేది.అయితే డా. ప్రసాద్ శెట్టి గారి యొక్క వైద్య సేవలను గురించి తెలుసుకొని వారిని సంప్రదించగా ఈరోజు ఆపరేషన్ ద్వారా ఒకేసారి రెండు మోకాలి కీళ్ల మార్పిడి చేయడం జరిగింది.ఈ యొక్క చికిత్స ను అతి తక్కువ ఖర్చుతో విజయవంతం చేయడంపట్ల మాణిక్యమ్మ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసి డా. ప్రసాద్ శెట్టి మరియు డా. దీపికా శెట్టి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు

**- మహిళా రైతులు సద్వినియోగపర్చుకోవాలి - మండల వ్యవసాయ అధికారి అనిల్**



లింగాల, మేజర్ న్యూస్: వ్యవసాయ యాంత్రీకరణ (ఎస్ఎంఏఎం) 2024 -25 కు గాను లింగాల మండలానికి ప్రభుత్వం 15 పనిముట్లు కేటాయించగా ఈ సంవత్సరం కేవలం మహిళ రైతులకు మాత్రమే ఇవ్వనున్నట్లు మండల వ్యవసాయ అధికారి అనిల్ తెలిపారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలానికి కేటాయించిన యాంత్రీకరణ వివరాలు జనరల్ కేటగిరి 10, ఎస్సీ సామాజిక వర్గానికి 2 , ఎస్టీ కు 3 మొత్తంగా 15 పనిముట్లు కేటాయించినట్లు తెలిపారు. పనిముట్ల వివరాలు బ్యాటరీ/పాదం/మానవీయంగా పనిచేసే స్ప్రేయర్ కేటగిరి వారిగా జనరల్ 3, ఎస్సీ 1, ఎస్టి 1 మొత్త%శీ% 5, పవర్ నాప్సాక్ స్ప్రేయర్ / పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్ కేటగిరి వారిగా జనరల్ 3, ఎస్సీ1, ఎస్టీ1 మొత్త%శీ%గా 5, రోటవేటర్ కేటగిరి వారిగా జనరల్ 2 మొత్త%శీ%గా 2 డిస్క్ హారో / కల్టివేటర్ / యంబి నాగలి / కేజ్ వీల్స్ రోటో పడిస్క్ హారో / కల్టివేటర్ / యంబి నాగలి / కేజ్ వీల్స్ రోటో పడ్లర్ కేటగిరి వారిగా జనరల్ 2 ,ఎస్టి 1, మొత్త%శీ%గా 3 కేటాయించినట్లు తెలిపారు. ఈ ఏడాది పనిముట్లు పొందేందుకు కేవలం మహిళా రైతులే అర్హులని తెలిపారు .ఈ రాయితీని పొందేందుకు మహిళల పేరు మీద భూమి నమోదై ఉండాలి. భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ సీ ( ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు మాత్రమే) దరఖాస్తులు ఈ నెల 25వ తేదీ లోపల చేసుకోవాలని తెలిపారు.ఆసక్తి గల మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కీర్తి శేషులు పట్లొల్ల రాంరెడ్డి వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం



నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :నాగర్ కర్నూల్ నగరం లో ని ఈదమ్మ గుడి దగ్గర దేశం కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన భగత్ సింగ్ రాజ్గురు సుగుదేవ్ బలి బలిదాన దివస్ సందర్భంగా మరియు ఆర్ఎస్ఎస్ ఆర్ఎస్ఎస్ సీనియర్ ప్రచారక్ కీర్తిశేషులు పట్లోల్ల రామ్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నాగర్ కర్నూల్ నగరంలో ఈదమ్మ గుడి పరిసరము నందు 50 మంది పైగా సుభాష్ యూత్ యువకులు మరియు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవా భారతి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు శ్రీ ఆకుతోట సాయిబాబా గారు ప్రసంగిస్తూ ఎంతోమంది ఆపదలో ఉన్న వారి జీవితాలను ఆదుకునే భాగ్యము రక్తదానం చేయడం ద్వారా, తమ జీవితాల్లో పుణ్యం చేసుకున్న వారు అవుతారని అన్నారు అలాగే ఈ కార్యక్రమంలో డాక్టర్ మంద పుల్లారెడ్డి, డాక్టర్ రోహిత్ ,ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘ చాలక్ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ పత్తికొండ రాము,మరియు ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ సేవ ప్రముఖ్ రవి మరియు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు యువకులు పాల్గొనడం జరిగింది.సేవ భారతి ఎక్కడ ఆపద,విపత్తు లు ఉన్న సేవ చేయడానికి సిద్ధంగా ఉంటుందని సీనియర్ అడ్వకేట్, స్టేట్ %దీూ=% కౌన్సిల్ మెంబర్ హనుమంతు రెడ్డి అన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీ, రెండు ట్రాక్టర్లు పట్టివేత - కేసు నమోదు






కల్వకుర్తి మేజర్ న్యూస్ :అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఒక లారీ, రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఆదివారం తెల్లవారుజామున డిండి చింతపల్లి నుండి ఒక లారీ అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా జెపి నగర్ వద్ద పట్టుకోవడం జరిగిందని, అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలో రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు, అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై మాధవరెడ్డి హెచ్చరించారు.

# అడుగంటిన నీళ్లు ఎండుతున్న పంటలు..



కోస్గి మేజర్ న్యూస్: మండలంలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో రైతులు పంటలకు నీళ్లు సరిపోక ఇబ్బందులు పడుతున్నారు.కోస్గి మండల పరిసర ప్రాంతాలలో గత వర్ష కాలంలో సరైన వర్షాలు లేకపోవడంతో వేసవికి ముందే భూగర్భజలాలు అడగంటుతున్నాయి.

వేసవి కాలం ఎండలు మండుతున్న బోర్లలో నీళ్ళు సరి పోవడం లేదు రైతన్న కు కష్టాలు మొదలైనవి వరి పంట సాగుకు కావలసిన నీళ్ల లేక

దండం చెరువు పాటు కాలువలు స్వయంగా రైతులే మరమ్మతు చేసుకున్నారు. ఈ వర్ష కాలంలో కోస్గి ప్రధాన నీటి వనరు అయినా దండం చెరువు లో ఆశించిన నీళ్లు రావడం జరిగింది. దండం చెరువు ప్రధాన తూము నుండి కాలువలు పూడికతో నిడిపోవడంతో సుమారు 20 మంది దాకా రైతులు 60 వేలు ఖర్చు పెట్టి జేసీబీ ల సహాయంతో కాలువలు మరమ్మతులు చేసుకున్నారు.యాసంగి ప్రధాన పంట వరికి సాగు నిమిత్తం బోర్ల పై ఆధారపడి పంటలు వేసుకున్న రైతులకు భూగర్భ జలాలు తగ్గిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉండటంతో దండం చెరువు ద్వారా నీళ్లు ఇవ్వాలని రెవిన్యూ

**వరి నాట్లు వేసిన రైతుల పాట్లు**
**అడుగంటిన జలాలు**
**దండం చెరువు నీటిపై ఆధారపడిన రైతులు**
**పాటు కాల్వల మరమ్మతులు చేసుకున్న రైతులు**

అధికారులను కోరడంతో అధికారులు స్పందించి వెంటనే చెరువు ద్వారా పంటలకు నీళ్లు ఇచ్చేందుకుఅంగీకరించారు.అధికారులు అనుమతి ఇచ్చిన పాటుకాల్వలు పూడికతో నిడిపోవడంతో రైతులే చందాలు వేసుకొని కాల్వల మరమ్మతులు చేసుకున్నారు.పంట చేతికొచ్చే సమయంలో బోర్లలో నీళ్లు లేకపోవడం వల్ల రైతులు దిగాలు చెందకుండా వారే స్వయంగా చెరువు కాలువల పూడికలను తీసి పంటలకు నీళ్లు అందంచడం జరిగింది.

**అభిప్రాయం..**

రైతులు కలసికట్టుగా మరమ్మతులు చేసుకున్నాము..

గండిట్ దేవేందర్,రైతు కోస్గి..



రైతులు అందరూ కలిసి కట్టుగా దండం చెరువు కాలవ పూడికలు తీసుకుని చెరువు నీళ్లు పంటలకు అందించడం జరిగింది.20 మంది దాకా రైతులు 60 వేల రూపాయల తో చెరువు తూము నుండి దేవుని చెరువు వరకు మరమ్మతులు చేసుకున్నాము..

## మండల ఫోటోగ్రాఫర్ల నూతన కమిటీ ఎన్నిక



లింగాల, మేజర్ న్యూస్:అచ్చంపేట తాలూకా ఫోటో యూనియన్ ఆధ్వర్యంలో లింగాల మండల ఫోటోగ్రాఫర్ల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం లింగాలలో మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గల ఫోటోగ్రాఫర్లు సమావేశమై ఏకగ్రీవంగా మండల కమిటీ అధ్యక్షులుగా మెరుగు భాస్కర్, ప్రధాన కార్యదర్శి గా మోర గణేష్ కోశాధికారి గా యండి సుల్తాన్ ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి సుర్వి కృష్ణ , అచ్చంపేట అధ్యక్షులు తాటికొండ గిరి, తాలూకా కోశాధికారి నాయకపు సళేశ్వరం, లింగాల మాజీ అధ్యక్షులు రొడ్డ రేణు, సీనియర్ ఫోటోగ్రాఫర్ ఆనంద్, వెంకటేష్, రఘు, రాజు, శివ, సంతోష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు



నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :తెలంగాణ రైతులను బి ఆర్ ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలు రుణమాఫీ చేస్తామని మోసం చేశారని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా ఆవేదన వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తాం అని రైతులను మోసం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అని అసెంబ్లీ సాక్షిగా మోసం చేశారని అన్నారు.రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడ్డట్లు చరిత్రలో లేదు అని అన్నారు.ముఖ్యమంత్రి స్పందించి వ్యవసాయ శాఖ మంత్రి గారు రుణమాఫీ పై చేసిన ప్రకటనను ఖండించి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల పైన ఉన్న రైతులకు కూడా రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బాలకిష్టయ్య, తాయప్ప,రాఘవేంద్ర ,రఘు తదితరులు పాల్గొన్నారు.

## కోటకొండ లో ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి



నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: మండలం పరిధిలోని కోటకొండ గ్రామంలో షహీద్ భగత్ సింగ్ 94 వర్ధంతి సందర్భంగా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి భగత్ సింగ్ చౌరస్తాలో భగత్ సింగ్ విగ్రహానికి నివాళులు అర్పించారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా జయలక్ష్మి యాదగిరి హాజీ భీమేష్ నరసింహ బోయ రవి పి ఓ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి సౌజన్య పిడి ఎస్ యు నాయకులు లక్ష్మణ్ అంజి నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం పీవైఎల్ జిల్లా కార్యదర్శి ప్రతాప్ ప్రభాకర్లు మాట్లాడుతూ ఆనాడు దేశం కోసం అతి చిన్న వయసులోనే 23 ఏళ్ల వయసులోనే భారతదేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి బ్రిటి సామ్రాజ్యాన్ని వణుకు పుట్టించిన గొప్ప దేశభక్తుడు కామ్రేడ్స్ భగత్సింగ్ అన్నారు. అలాంటి భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత సామ్రాజవాదానికి కుల మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఆనాడు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు కలిసి అమెరికా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా బ్రిటిష్ పాలకులకు వణుకు పుట్టించే విధంగా పోరాటాలు సాగించి దేశ స్వాతంత్రం లో ముందుండి ప్రాణాలు అర్పించిన గొప్ప దేశభక్తులు కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్ గురుసుకుదేవులు. అని నేటి పాలకులు ఆనాడు దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను తృణప్రాయం అర్పించిన షాహిద్ భగత్ సింగ్ రాజ్ గుర్ సుఖదేవ్ ల ఆశయాలను ఈనాటి పాలకులు తుంగలో తొక్కుతూ నేడు భారతదేశంలో అమెరికా సామ్రాజ్యవాదాని కుల మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ భారతదేశంలోని యువకులను అటువైపు మళ్లిస్తున్నారు. నిజంగా దేశ స్వతంత్రం కోసం కలలుగన్న దేశభక్తుల ఆశయాలను నేటి పాలకులు వారి స్వార్ధ రాజకీయాల కోసం భారతదేశాన్ని కుల మతోన్మాదాన్ని అమెరికా సామ్రాజవాదానికి తాకట్టు పెడుతున్నారు. పెట్టుబడిదారుల వ్యవస్థలను తీసుకొచ్చి దేశంలోని ఉండే యువతను చెడు వ్యసనాల వైపు కుల మతోన్మాదం వైపు మళ్ళిస్తున్నారు. కాబట్టి నేటి యువత భగత్ సింగ్ రాజ్ గుర్ సుఖదేవ్ ఆశయాలు బాటలో నడవాలని పిలుపునిచ్చారు. అప్పుడే వారు కలలు కన్నా భారతదేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్టుగా అనుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొని బైకుల తో ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు జిల్లా నాయకులు రాము మాజీ నాయకులు హనుమంతు ఇస్మాయిల్ బోయ రవి అంజి మౌలాలి లక్ష్మణ్ సాబీర్ . శ్రీను నయూమ్ హాజీ రాము మిట్టే ఖాసీం రాంచందర్ సాజిద్ ఖాజా కృష్ణ వి నర్సింలు. నరేష్ మల్లేష్ భోగం అశోక్ సరళ లక్ష్మి. మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి



అచ్చంపేట మేజర్ న్యూస్ :భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా అచ్చంపేట పట్టణంలో సిపిఐ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ నాయకులు అచ్చంపేట నియోజకవర్గ ఇన్చార్జి పెరుముల గోపాల్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ డ్రైవర్ల పాల్గొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకుడు గోపాల్ మాట్లాడుతూ భగత్ సింగ్ పూర్తి ని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, పెద్దలు హరి సింగ్, కాజామీయ, చౌక అక్బర్, కాజా, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్లో విద్యార్థుల ఘర్షణ

### ఓ విద్యార్థికి చెయ్యికి గాయం

కల్వకుర్తి మేజర్ న్యూస్: కల్వకుర్తి పట్టణంలోని ఎస్సీ హాస్టల్ లో శనివారం రాత్రి ఇద్దరు విద్యార్థులు ఘర్షణ పడ్డారు. వివరాల్లోకి వెళ్తే కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి రాఘవేందర్, ఏడవ తరగతి చదువుతున్న లోకేష్ శనివారం రాత్రి 8:30 సమయంలో ఎస్సీ హాస్టల్ లో లోకేష్ పెట్టె తాళం రాఘవేందర్ తీశాడని లోకేష్ ప్రశ్నించగా ఇద్దరి మధ్య ఘర్షణ కావడంతో తోపులాటలో లోకేష్



ఎడమ చేతికి ఫ్యాక్చర్ అయ్యిందని హాస్టల్ వార్డెన్ కృష్ణయ్య తెలిపారు, వెంటనే ఇద్దరు విద్యార్థుల కుటుంబ సభ్యులను ఉదయం హాస్టల్ కు పిలిపించి మాట్లాడడం జరిగిందని వార్డెన్ కృష్ణయ్య తెలిపారు, లోకేష్ చేతి గాయానికి అయిన హాస్పిటల్ ఖర్చును రాఘవేందర్ కుటుంబ సభ్యులు భరిస్తామని ఇరు కుటుంబాల విద్యార్థుల తల్లిదండ్రులు ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు, ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావతం కాకుండా చర్యలు తీసుకుంటామని వార్డెన్ కృష్ణయ్య పేర్కొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకోండి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామొద్దీన్**



కల్వకుర్తి మేజర్ న్యూస్ :రాజీవ్ యువ వికాసం" పథకం కోసం నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకోండని నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామొద్దీన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 వేల కోట్లతో ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం లో అర్హులైన యువకులకు లక్ష నుండి రూ.4 లక్షల రుణం మంజూరు చేయనుందన్నారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల చివరి తేదని తెలిపారు, 60 నుంచి 80 శాతం వరకు సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని, ఈ పథకం ద్వారా తెలంగాణ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారన్నారని నిజాముద్దీన్ పేర్కొన్నారు.

### అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీ, రెండు ట్రాక్టర్లు పట్టివేత. కేసు నమోదు

కల్వకుర్తి మేజర్ న్యూస్ :అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఒక లారీ, రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఆదివారం తెల్లవారుజామున డిండి చింతపల్లి నుండి ఒక లారీ అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా జెపి నగర్ వద్ద పట్టుకోవడం జరిగిందని, అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలో రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు



చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు, అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై మాధవరెడ్డి హెచ్చరించారు.

# బ్రాహ్మణ సంక్షేమానికి కృషి చేస్తాం : ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి





నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :నాగర్కర్నూల్ నియోజకవర్గంలో బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే కుచ్ కుల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి లు తెలిపారు. ఆదివారం నియోజకవర్గ బ్రాహ్మణులు హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సీలను కలిసి వినతిపత్రం అందజేశారు.

నియోజకవర్గంలోని ఐదు మండలాలు, పట్టణంలోని పేద బ్రాహ్మణులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, నియోజకవర్గం కేంద్రమైన నాగర్ కర్నూల్ పట్టణంలో బ్రాహ్మణ భవన్ కు స్థలం కేటాయించి భవనం కట్టించాలని ఇందుకోసం నిధులు మంజూరు చేయాలని బ్రాహ్మణులు కోరారు. దీంతోపాటు పేద బ్రాహ్మణ విద్యార్థులకు ఉద్యోగ మరియు విద్యా అవకాశాల కోసం ఈ డబ్ల్యూ సర్టిఫికెట్లను జారీ చేసేలా తాసిల్దార్లకు ఆదేశాలు ఇవ్వాలని వారు ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు ఇచ్చిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ఈ దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.

నిరుపేదలై ఉండి, గ్రామాల్లో ఖాళీ స్థలాలు ఉన్న బ్రాహ్మణులకు వెంటనే ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు వారు తెలిపారు. బ్రాహ్మణ భవన్ స్థలం కోసం, జిల్లా కలెక్టర్ లేఖ రాస్తానన హామీ ఇచ్చారు. సమాజంలో గతంలో ఉన్న స్థానం ఉండి, నేడు ఆర్థికంగా వెనకబడిన బ్రాహ్మణులకు సహాయ సహకారాలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ని కలిసిన వారిలో బ్రాహ్మణ సంఘం నాయకులు దుర్గి శ్రీకాంత్ శర్మ, నర్వ దిలీప్ కుమార్, వెల్దండ ప్రదీప్ కుమార్, వినోదాచార్యులు, సంతోష్ శర్మ, పవన్ కుమార్ శర్మ, రఘునాథ్ రావు, రాంప్రసాద్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2011-12 బ్యాచ్



మద్దూరు మేజర్ న్యూస్ : మద్దూరు షా గార్డెన్లో ఆదివారము 2011-2012 విద్యా సంవత్సరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దూరు విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించరు,పదో తరగతి విద్యార్థులు జ్ఞాపకాల నెమరు వేసుకుంటూ ఒకరు ఒకరికి ఒకరు తాము అనుభవించినటువంటి జ్ఞాపకాలను పంచుకొని సంతోషంగా పలకరించుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి వేణుగోపాల్ సార్ అశోక్ కుమార్ వేగప్ప సవిత అలివేలు భాను ప్రకాష్ కృష్ణ వసంత కుమార్ శ్రీనివాస్ శంకర్ అంజనాయక్ సోమ్లా నాయక్ అనిత వరలక్ష్మి ఉపాధ్యాయులను పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానించడం విద్యార్థ మొత్తం 55 మంది విద్యార్థులు పాల్గొన్నారు కే వెంకటేష్ డి కృష్ణవేణి ఎస్ రవీందర్ నీరజ కే మల్లేష నీలమ్మ మంజుల తదితరులు పాల్గొన్నాను.

# నేటితరం యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలి..

**- జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య.. - వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఘనంగా భగత్ సింగ్ కు నివాళి..**



వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఈరోజు తంగా పోరాడిన భగత్ సింగ్ ను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య పిలుపునిచ్చారు యువజన కాంగ్రెస్ మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య పోరాటయోధుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం రోజు వనపర్తి పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారత స్వతంత్ర పోరాటయోధుడు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ మాజీ కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదయ్య, రఘుపతిరావు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయిబి మన్యంకొండ మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, మాజీ కౌన్సిలర్బి కృష్ణ బాబు ,డైరెక్టర్ సురేష్, ఎత్తం రవి,కిరణ్ ,సురేష్,విక్కీ ,నందు ,రణధీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



గండీడ్ మేజర్ న్యూస్: దేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పిసిసి సభ్యులు నరసింహారావు అన్నారు.ఆదివారం సాలార్ నగర్ గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో సుప్రీంకోర్టు తీర్పు అనుగుణంగా దళితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించి చట్టబద్ధత కల్పించడం జరిగింది అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దళితుల పక్షాన నిలిచి వారి అభివృద్ధి కోసం నిరంతరంగా పనిచేస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బాలస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న,ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోరు కృష్ణయ్య,కార్మికుల సంఘం అధ్యక్షుడు గుముడాల చెన్నయ్య, వివేకానంద్,శ్రీనివాస్,పల్లె నర్సింలు, బాలకృష్ణ,రాజు, రాజిరెడ్డి, కిష్టయ్య, కృష్ణయ్య, బంటు కృష్ణయ్య,రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## కందూరు జాతరలో చలివేంద్రం ప్రారంభం



అడ్డాకుల,మేజర్ న్యూస్ : అడ్డాకుల మండల పరిధిలోని కందూరు రామలింగేశ్వర స్వామి జాతరలో ఆదివారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాలతో కందూరు రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ రమేష్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి చలివేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు టి. శ్రీనివాసరెడ్డి, కదిరే శ్రీనివాస్ యాదవ్, తిరుపతయ్య యాదవ్ చల్మారెడ్డి రాములు యాదవ్, సాంబశివుడు,మేస్త్రి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజు నాయక్ తండాలో ఘనంగా గంప జాతర...



కోయిలకొండ మేజర్ న్యూస్: మండలంలో ఉన్న రాజు నాయక్ తాండ గ్రామ పంచాయతీ లోని ఉన్న గిరి జనులు గంపజాతర కార్య క్రమాన్ని ఘనంగా జరు పుకున్నారు. అంతకుముందు గిరిజనులు గ్రామ సమీపంలో ఉన్న అడవి ప్రాంతానికి వెళ్లి గిరిజనుల కుల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వంట కార్యక్రమం ఏర్పాటు చేసి భోజనం చేయడం జరుగుతుందని గిరిజనులు తెలిపారు. అంతకుముందు గ్రామంలో గంప జాతర ఊరేగింపు కార్యక్రమాన్ని గిరిజనులు ఘనంగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా గిరిజన సాంప్రదాయ పాటలకు గిరిజన మహిళలు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం .రాము నాయక్ ,జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు వి వెంకట్ నాయక్, కే గోపాల్ నాయక్ ,విక్రమ్ నాయక్, ఆర్ హనుమంతు నాయక్, ఎల్ సి బీముడు నాయక్, ఆర్ నారాయణ నాయక్ ,గోవింద నాయక్ ,తాండ యువకులు ఎల్ సి రాజు నాయక్ గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ జన్మదినం సందర్భంగా ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలోఘనంగా మేగా రక్తదాన శిబిరం

**- రక్తదాన శిబిరానికి సహాయ సహకారాలు అందించిన వడ్డె రాములు అన్నకు కృతజ్ఞతలు తెలిపిన ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు**







మదనాపురం మేజర్ న్యూస్ :మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో భగత్ సింగ్ జన్మదిన సందర్భంగా భగత్ సింగ్ స్పూర్తితో ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. వనపర్తి ప్రభుత్వ బ్లడ్ సెంటర్ వాళ్లు రక్త నిల్వలు తక్కువ ఉండడంతో ఒక్కరోజు ముందు సమాచారం ఇవ్వడంతో ఫ్రెండ్స్ యువజన సంఘం ముందుకు వచ్చి భగత్ సింగ్ జన్మదిన సందర్భంగా యువత, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి34మంది రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరానికి సహాయ సహకారాలు భోజనాలు పండ్లు అందించిన మదనాపురం మండలం కేంద్రానికి చెందిన వడ్డే రాములు కు ఫ్రెండ్స్ ఈరోజు సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షులు రవీందర్ యాదవ్, జనరల్ సెక్రెటరీ అశోక్, కన్వీనర్ సుంకాల కురుమన్న, కోశాధికారి నరసింహ, గేమ్ సెక్రెటరీ కాకి మహేష్ ఆర్మీ, వాకిటి శివ,రాణి,నవీన్, రాఘవేంద్ర, శివకేశవరెడ్డి, మహేష్ యాదవ్, వై రాజు, రవికుమార్, బొగ్గు పెంటన్న, సి మహేష్, వంగూరు రాము,కాకి రాము, శేఖర్,సురేష్, తిరుపతయ్య, కృష్ణ, మొగిలన్న, విరంజ్, తిరుపతి, వనపర్తి ప్రభుత్వ బ్లడ్ సెంటర్ సిబ్బంది, కొన్నూర్ యువకులు అంబేద్కర్ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి**



మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్: మండల పరిధిలోని రామచంద్రాపుర్ గ్రామంలో రైతులు వేసిన పంటలు అకాల వర్షాల వల్ల పాడైనవి. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి స్వయంగా వెళ్లి రాంచంద్రాపూర్ గ్రామంలో పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన రైతులను పరామర్శించి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని అలాగే ప్రభుత్వం నుంచి రావాల్సిన పంట నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రామచంద్రాపూర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి, మంద కృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాభిషేకం..



కోస్గి మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సి వర్గీకరణ బిల్లుకు చట్ట భద్రత కల్పించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంద కృష్ణ మాదిగల చిత్ర పటాలకు పభిషేకం చేశారు.ఆదివారం కోస్గి పట్టణంలోని శివాజీ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణ బిల్లు చట్ట భద్రత కల్పించడంతో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రసన్న రెడ్డి, స్థానిక నాయకులు బర్రె వెంకటయ్య,కనకయ్య లు పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత పక్షపతిగా వుంటూ ఎన్నోఏళ్లుగా మాదిగలకు చేస్తున్న పోరాటాన్ని గుర్తించి వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం శుభ పరిణమమన్నారు. మంద కృష్ణ మాదిగల చేస్తున్న వర్గీకరణ పోరాటాన్ని మొదట తెలంగాణలో వర్గీకరణ బిల్లుకు చట్ట భద్రత కల్పించడం పట్ల మాదిగలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బ్యాగారి రాములు,గౌరగాళ్ల కృష్ణ తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న జికేఆర్ ఫౌండేషన్. వ్యవస్థాపకులు. కోనరాజశేఖర్



దేవరకద్ర మేజర్ న్యూస్ : దేవరకద్ర మండల పరిధిలోని చిన్న రాజామూర్. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త హరిజన్ జట్టి తల్లి జానమ్మ అనారోగ్యంతో మరణించడంతో. అట్టి విషయాన్ని జికేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనలజశేఖర్ తెలుసుకొని..దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి. ఆదేశానుసారం. వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి మట్టి ఖర్చులనిమిత్తం వారి కుటుంబ సభ్యులకు. అందజేశారు.మరియు అదే విధంగా బసవయ్య పల్లి. గ్రామానికి చెందిన సాకలి సరోజ. అనారోగ్యంతో మరణించడంతో వారి. కుటుంబ సభ్యులకు కూడా మరో 5000 రూపాయలు. అందజేశారు.మరియు అదే విధంగా కోయిల్ సార్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్త హర్జున్ . ఐక్యమ. అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి కూడా 5000 రూపాయలు. అందజేశారు ఇలా ప్రతి కుటుంబానికి.మట్టి కారుసుల నిమిత్తం. మండలంలోని ప్రతి గ్రామాలలోని బిదవల్లు. వాళ్ళు ఎవరైనా సరే మరణించిన ప్రతి .కుటుంబాలకు అండగా నిలుస్తున్న జీకేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్ తెలిపారు ప్రతి గ్రామంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన స్థానికులు కుటుంబ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత



కొత్తపల్లి ,మేజర్ న్యూస్: మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లింగాల్చేడ్ వాగు నుంచి అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మద్దూరు పోలీసులు ట్రాక్టర్. (TG38T0365, TG38 T0366 )పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఎక్కమేడు గ్రామనికి చెందిన ట్రాక్టర్ యజమాని గాదెపాక బాలవర్ధన్ పై కేసు నమోదు చేయడం జరిగిందని మద్దూర్ ఎస్సై విజయ్ తెలిపారు. మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మాజీ మంత్రి

**మొదటిపేజీ తరువాయి...** ఎవరు రాలేదని రైతులు మాజీ మంత్రి దృష్టికి తీసుకురాగా వ్యవసాయ అధికారులకు ఫోన్ చేసి వెంటనే క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టం పై అంచనాలు వేయాలని కోరారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ

తెలంగాణ రైతాంగం దిక్కుతోచని పరిస్థితిలో ఉందన్నారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారన్నారు.

తిండి తిప్పలు లేకుండా నాటు పెట్టుకున్న రైతులకు కోత దశలో ఉండగా వడగండ్ల వాన కారణంగా వరి పంటలు దెబ్బ తిన్నాయని, వడగండ్ల వానతో పండిన పంటలు నష్ట పోతే అధికారులు ఎవరు రాలేదని కనీసం రైతులని ఓదార్చడానికి కూడా ఎవరు రాలేదని విమర్శించారు.

అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం అంచనా వేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

అంతేకాక ప్రతి ఎకరాకు రూ. 40 వేళా చొప్పున ఆర్థిక సహాయం అందించాలి కోరారు. తక్షణ సహాయం కింద రూ:10 వేలు ఇవ్వాలన్నారు.

ఈ సమస్యను కెసిఆర్.. కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు ప్రభుత్వం ఆదుకోకుంటే రైతుల కు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల్లో హామీ మేరకు

రైతులకు రైతు భరోసా రాలేదు.. రుణమాఫీ చేయలేదు.. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, మహబూబ్నగర్ మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీనివాసులు, రాజగోపాల్ యాదవ్, బొక్కలోనిపల్లి మాజీ ఉప సర్పంచ్ అశోక్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ తిరుపతయ్య యాదవ్, బొక్కలోనిపల్లి పార్టీ అధ్యక్షులు తిరుపతయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నయ్య యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు మారుతి గౌడ్, నాగులు, వెంకటయ్య తదితరులు

## ఘనంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



కోయిల్ కొండా మేజర్ న్యూస్: పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న పెద్ద మజీ ద్ లో ముస్లిం సోదరులకు మండల గౌడ సంఘం అధ్యక్షులు వై. పవన్ గౌడ్ ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అంతకుముందు ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినందుకు గౌడ సంఘం మండల అధ్యక్షులు వై పవన్ కుమార్ గౌడ్ కు మండల ముస్లిం సోదరులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ నాయకులు అబిజయ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై .విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యపాల్ రెడ్డి, పి శేఖర్ ,పెరివిడ్ రమేష్ ,రవి నాయక్, గౌస్, రామస్వామి విట్టల్ నాయక్ రాము నాయక్ సుధాకర్ రెడ్డి ,సురేందర్ రెడ్డి , నాగరాజు, యూనుస్, దస్తూ , రైహి మాన్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## మలుపు వద్ద పొంచి ఉన్న ప్రమాదం - పట్టించుకోని అధికారులు



కల్వకుర్తి మేజర్ న్యూస్ : కల్వకుర్తి పట్టణంలోని కల్వకుర్తి నుండి జడ్చర్ల ప్రధాన రహదారి ఎల్ఐసి ఆఫీస్ సమీపంలో ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్ కు వెళ్లే రహదారి మలుపు ప్రమాదానికి పొంచి ఉందని పట్టణ ప్రజలు వాపోయారు. ఇప్పటికే మలుపు వద్ద అనేక మార్లు ప్రమాదాలు జరిగాయని, పట్టించుకున్న నాథుడే లేడని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు, వాహనదారులు, కాలనీకి వెళ్లే ప్రజలు రాత్రి వేళలో ఆ మలుపు వద్ద డ్రైనేజీలో పడి ఆసుపత్రుల పాలయ్యారని కాలనీ ప్రజలు తమ గోడును విన్నపించారు, మూగ జీవాలు కూడా అందులో పడి మృతి చెందనట్లు తెలిపారు, ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోని మునుముందు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మలుపు వద్ద కంచే ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఏప్రిల్ 4న అంబాత్రయ క్షేత్రంలో గోమాత కళ్యాణోత్సవం

- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రాక -శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి




నారాయణపేట మేజర్ న్యూస్: లోకకళ్యాణం కోసం గోమాత కళ్యాణం కార్యక్రమం ఐదవ సారి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని అంబాత్రయ క్షేత్రం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి అన్నారు. ఆదివారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో వెలసిన అంబాత్రయ క్షేత్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 2021 లో మొదటిసారి గోమాత కల్యాణం నిర్వహించమన్నారు. వచ్చే నెల నాలుగవ తేదీన శుక్రవారం ఉదయం 9 .9 నిమిషాలకు 5 వ సారి నిర్వహించనున్న గోమాత కల్యాణానికి వధువు పేరు అరుంధతి వరుడు పేరు వశిష్ట వధూవరులకు గోమాత కళ్యాణం జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఉన్నతాధికారులకు అలాగే తెలంగాణ రాష్ట్రానికి చెందిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కు ఆహ్వానం అందజేయడం జరిగిందని తెలిపారు. సనాతన ధర్మం ప్రకారం గోమాత లక్ష్మీదేవి స్వరూపమని గోమాత ఆరాధనతో సకల దేవుళ్ళ పూజ ఫలం లభిస్తుందని తెలిపారు. కావున హిందూవు బంధువులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పిల్ల పుట్టకముందే కుల్ల కుడుతున్న విపక్షాలు

-అవన్నీ అవినీతి పార్టీలే -అందరూ ఒక్కటైనా బిజెపిని ఎదుర్కోలేరు

-బిబిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :డిలిమిటేశన్ విషయంలో విపక్షాల పార్టీలు పిల్ల పుట్టక ముందే కుల్ల కుట్టినట్లు వ్యవహరిస్తున్నాయని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ ఒక ప్రకటనలో విమర్శించారు.అసలు కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్ విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకాకున్నా దక్షణ భారత దేశం లోని విపక్షాల పార్టీలు రాద్ధాంతం సృష్టిస్తున్నాయనీ అన్నారు.నిన్న చెన్నైలో జరిగిన విపక్ష పార్టీల సమావేశంలో పాల్గొన్న పార్టీలన్నీ ఒక దొంగల ముఠా అని అన్నారు.వారు సాధించిన అభివృద్ధి చెప్పుకోవడానికి ఏమీ లేక ప్రాంతీయ ద్వేషాలను రెచ్చ గొడుతున్నయని అన్నారు.ఆ సమావేశంలో పాల్గొన్న సి ఎం లు,పార్టీల నాయకులు పీకల్లోతు అవినీతిలో కూరుకున్న పార్టీలే నని అన్నారు.అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, పార్టీలు మద్యం కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్నయనే అన్నారు.వారి అవినీతి మరకలు బయట పడొద్దనే కానీ పోని డిలిమిటేషన్ కు తెర తిశాయని అన్నారు.ఎందరు ఎన్ని కుట్రలు చేసినా బిజెపి నీ అడ్డుకోలేరని స్పష్టం చేశారు.కాగా రాష్ట్రంలో కయ్యం ఆడుతూ కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీలు అక్కడ ఎలా కలిధాయని ప్రశ్నించారు.దీంతో బి ఆత్ ఎస్,కాంగ్రెస్ ఒక్కటేనన్న విషయం రుజువైందని అన్నారు.రానున్న రోజుల్లో ఆరెండు పార్టీల కు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.


## విద్యుత్ షాక్ తగిలి మూడు గొర్రెలు మృతి



వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ నియంత్రిక ఎర్త్ ద్వారా కరెంట్ షాక్ తగిలి 3 గొర్రెలు మరణించాయి3 గొర్రెలు అస్వస్థత కు గురయ్యాయి వివరాల్లోకి వెళ్లగా పెద్దగూడెం గ్రామానికి చెందిన జానప్ప కు 40 గొర్రెలు ఉన్నాయి. ఆదివారం ఉదయం 8 గంటలకు మేపుటకు తీసుకెళ్తుండగా ఎస్సీ కాలనీలోని నియంత్రికకు సమీపంలో 15 ఫీట్ల మేర ఎర్త్ షాక్ వ్యాపించడంతో షాక్ తగిలి 3 గొర్రెలు అక్కడికక్కడే మరణించాయి. 3 గొర్రెలు అస్వస్థతకు గురి అయినట్లు గొర్రెల యజమాని జానప్ప తెలిపారు వీటి విలువ 50,000 ఉంటుందని ఆయన అన్నారు. అక్కడ కు చేరుకున్న విద్యుత్ ఏఈ చంద్రశేఖర్ పరిశీలించి పంచాయతీ కార్యదర్శి వెటర్నరీ డాక్టర్ ఇచ్చిన పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా గొర్రెల యజమానికి విద్యుత్ శాఖద్వారా నష్టపరిహారాన్ని అందించే ఏర్పాటు చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఈ నియంత్రిక దగ్గర కరెంట్ షాక్ తగిలి గతంలో కూడా విద్యుత్ ప్రమాదం జరిగిందని ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఈ విషయమై భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదం జరగకుండా ప్రభుత్వ భూమి ఉంటే లేదా రైతుల భూమి ఇస్తే నియంత్రికను తరలిస్తామని ఏ ఈ గ్రామస్తులకు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొండన్న పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ లైన్మెన్ గఫార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# 21వ వార్డులో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు..

**- స్వతంత్ర ఉద్యమంలో ఆయన త్యాగం వెలకట్టలేనిది... - వనపర్తి కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్వారా పోగు వెంకటేష్...**




వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఆధ్వర్యంలో 21వ వార్డులో ఆదివారం భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం జరుపుకోవడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య పోరాట యోధుడు భగత్ సింగ్ గారి వర్ధంతి సందర్భంగా 21 వ వార్డు కర్రెమ్మ గుడి దగ్గర భగత్ సింగ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన 21 వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మహిళా అధ్యక్షురాలు గంధం చిట్టెమ్మ గంధం నాగరాజు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ గారు మాట్లాడుతూ నేడు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల అమర త్యాగాలకు దేశం గర్విస్తోంది. భరతమాతను దాస్యశృంఖలాల నుంచి విడిపించడానికి అసమాన పోరాటం చేసిన ఆ ముగ్గురు వీరులు చిన్న వయసులోనే ఆ ముగ్గురు వీరులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు. ఉరి శిక్ష ను కూడా ఆనందంగా స్వీకరించి బలిదానం చేసిన రోజు మార్చి 23. ఆ వీరులు ప్రాణత్యాగం చేసిన నాటి రోజునే వారి జ్ఞాపకార్థం షహీద్ దివస్‌గా జరుపుకుంటున్నాం. ఆ ముగ్గురూ భగత్‌సింగ్, సుఖ్‌దేవ్ థాపర్, శివ్‌రామ్ రాజ్‌గురులు. బ్రిటిష్ పాలన అంతంకావాలని పరాయి పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టి 23 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన ఈ ముగ్గురు వీరులు నాటి తరానికే కాదు, నేటి యువతకు కూడా ఆదర్శం గంధం నాగరాజు మాట్లాడుతూ భగత్ సింగ్ గారి స్ఫూర్తితో ఈనాటి యువత భగత్ సింగ్ ఆదర్శంగా తీసుకోవాలి భగత్ సింగ్ ఉరికంబం ఎక్కడానికి ముందు కూడా తమ ముఖంలో చిరునవ్వు చెరగనివ్వని ఈ యోధులు, చావును కూడా ఎంతో ఆనందంగా స్వీకరించారు. 1931 మార్చి 23న ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న పంజాబ్ హుస్సైన్‌వాలా ప్రావిన్స్ జైల్లో ఈ వీరులను ఉరికంబానికి బలిచ్చారు. భరతమాతను బ్రిటిషర్ల చెర నుంచి విడిపించి, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారుల్లో భగత్‌సింగ్ ఒకరు. అందుకే ఆ విప్లవ వీరుడ్ని షహీద్ భగత్‌సింగ్‌గా పిలుస్తారు. 1907 సెప్టెంబరు 28న ప్రస్తుత పాకిస్థాన్‌లోని లాహోర్‌లో జన్మించిన భగత్‌సింగ్ చిన్న వయసులోనే జాతీయోద్యమంలో పాల్గొన్నారు. తనకు వివాహం చేయాలన్న తల్లిదండ్రుల నిర్ణయం తెలుసుకున్న భగత్, ఆ ప్రయత్నాన్ని మానుకోమని ఉత్తరం రాసిపెట్టి ఢిల్లీకి చేరారు ఈ కార్యక్రమంలో కొమ్ముటిల్లు గంధం రవి గంధం మహేష్ ఈరపోగు అంజి డి గట్టయ్య కాకులోరం చిన్న మన్యం గంధం గోకరయ్య డి డబ్బమషన్న గంధం ఆంజనేయులు కే పెద్ద మన్యం డి వెంకటయ్య బింగి కృష్ణమ్మ గంధం మన్నెమ్మ బింగి రాములు గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడాకారులను సన్మానించిన సిఐ.రామ్ లాల్



మక్తల్ మేజర్ న్యూస్ జాతీయస్థాయి సైకిలింగ్, షూటింగ్ బాల్, టెన్నికాయిట్ క్రీడలలో బంగారు పతకాలు, వెండి పతకాలు సాధించిన క్రీడాకారిణులను, క్రీడాకారులను ఆదివారం మక్తల్ సీఐ కార్యాలయంలో శాలువా, మెమెంటో, మెడల్, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించిన సీఐ రామ్ లాల్, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, షూటింగ్ బాల్ అధ్యక్షుడు సత్య ఆంజనేయులు ఘనంగా సన్మానించి అభినందించారు. సీఐ రామ్ లాల్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని, స్పోర్ట్స్ కోటాలో రెండు శాతం ఉద్యోగాలు లభిస్తాయని, పై చదువుల కొరకు సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో ఆడే విధంగా ప్రోత్సహించాలని, క్రీడల వలన మానసిక ఉల్లాసము, సమాజంలో గౌరవం, శారీరకద్రుడత్వము, సంపూర్ణ ఆరోగ్యము కలుగుతాయని, క్రీడల కొరకు ,క్రీడాకారుల కొరకు నా పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.అలాగే బి.గోపాలం విశ్రాంత పి ఈ టి రిటైర్మెంట్ తర్వాత కూడా క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ఇస్తూ, స్వంత ఖర్చులతో జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయి క్రీడలకు పంపడం చాలా అభినందనీయమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ జిల్లా అధ్యక్షుడు సత్య ఆంజనేయులు, కార్యదర్శి రమేష్ కుమార్ ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, పీఈటీలు ఆర్. స్వప్న, దేవకమ్మ ,శ్రీలత ,అనూష, గాయత్రి, తల్లిదండ్రులు జి. శివకుమార్, ఓబయ్య, మధుబాబు, లక్ష్మణ్ ,మేస్త్రి శివకుమార్ ,పిఈటి శ్యాం, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చింతపండు క్వింటాకు రూ.15వేలు

నవాబుపేట్ మేజర్ న్యూస్: నవాబుపేట్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం చింతపండు ధర క్వింటాకు రూ.15వేలు దాటింది.చింతపండు విక్రయిస్తున్న రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ఆదివారం మార్కెట్ యార్డుకు113క్వింటాళ్లు వచ్చినట్లు,మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.క్వింటాకు గరిష్టంగా రూ.15,601ధర లబించినట్లు,కనిష్టంగా క్వింటాకు రూ.4,612ధర లబించినట్లు మార్కెట్ కార్యదర్శి తెలిపారు.

## వడగండ్ల వానకు రాలిన మామిడికాయలు ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆవేదన



వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :వనపర్తి మండలంలోని కడుకుంట్ల గ్రామ పరిధిలోని శ్రీనివాస్ గౌడ్ అనే రైతుకు చెందిన 4 ఎకరాలలో 200 మామిడి చెట్లకు గత రాత్రి కురిసిన వడగండ్లకు మామిడికాయలు సుమారుగా 60 నుంచి 70% నేలకు రాలాయి. అని రైతు శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు .ముందు జాగ్రత్తగా గాలులు వీచినప్పుడు మామిడికాయలు నేల రాలుతాయని పిందేలు ఉన్నప్పుడే ప్రతి మామిడి పిందెలకు ప్లాస్టిక్ కవర్ను కట్టినట్లు ఆయన తెలిపారు .అయినా కూడా వడగండ్ల దాటికి తట్టుకోలేక మామిడికాయలు నేల రాలినట్లు ఆయన తెలిపారు. సుమారుగా 2లక్షల రూపాయల దాకా నష్టం జరిగినట్లు రైతు శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, ఉద్యానవన శాఖ వారు ఆదుకోవాలని కోరారు.

## ఇమామ్, మౌజన్ లకు బట్టలు పంపిణీ







మద్దూరు మేజర్ న్యూస్ :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం కు వచ్చినప్పటి నుంచి ఆనవాయితీగా రంజాన్ నెలలో ప్రతి సంవత్సరం ఇమామ్, మౌజన్లకు బట్టలు పంపిణీ చేస్తారు ఈ సంవత్సరం నియోజకవర్గం లోని అన్ని మస్జిద్ లలో ఇమామ్, మౌజన్ లకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జామ మస్జిద్ కమిటీ అధ్యక్షులు షేక్ మొహమ్మద్,జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు అబ్దుల్ రహీం, హబీబ్,ఉస్మాన్,సలాం, హుస్సేన్,అహ్మద్,ఖలీల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### సిర్సనండ్ల దేవాలయ భూములు సాగుచేసుకుంటున్న

# గిరిజనులకే హక్కులు కల్పించాలి

**బిగిరిజన సంఘం మండల నాయకుడు సరిరాం నాయక్**



చారకొండ: మేజర్ న్యూస్ ( మార్చి 23 ) మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆగ్రహారంతండా, గైరాన్ తండాకు చెందిన గిరిజనులు స్వామి వారికి సేవలు చేస్తూ అక్కడ వున్న అడవులను కొట్టుకుంటూ రెండు తరాలనుంచి సాగు చేసుకొంటున్న భూములపై గిరిజనులకు హక్కు కల్పించాలని గిరిజన సంఘం మండల నాయకుడు సరిరాం నాయక్ అన్నారు. ఆదివారం హైదరాబాద్లో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి నివాసంలో ఆయనను మండల గిరిజన సంఘం నాయకులు కలిసి దేవాలయ భూములను సాగు చేసుకొంటున్న గిరిజనులకే హక్కులు కల్పించాలని వినతి పత్రం అంజేశారు. ఎంపీ మల్లు రవిని కలిసిన వారిలో గిరిజన సంఘం మండల నాయకులు సంతోష్ నాయక్, శ్రీనునాయక్, రామ్లాల్ నాయక్, రవినాయక్, శివనాయక్ తదితరులున్నారు.

ఎంపీ మల్లు రవికి వినతి

మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి దేవాలయ మాజీ చైర్మన్ దేరం మల్లికార్జున శర్మ ఆదివారం ఎంపీ మల్లు రవిని కలిసి దేవాలయ అభివృద్ధి కోసం వినతి పత్రం అందజేయడంతో సానుకూలంగా స్పందించిన ఎంపీ మల్లు రవి ఆలయ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.

## జూపల్లి సమీపంలో అదుపుతప్పి లారీ బోల్తా : ఎస్ఐ శంషోద్దీన్



చారకొండ: మేజర్ న్యూస్ (మార్చి 23 ) అదుపుతప్పి లారీ బోల్తా పడిన సంఘనటన చారకొండ మండలంలోని జూపల్లి సమీపంలోని జడ్చర్ల- కోదాడ జాతీయ రహదారిపై ఆదివారం చోటు చేసుకొంది. ఎస్ఐ శంషోద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి నుండి దేవరకొండ వైపు ఐరన్ లోడుతో వెళ్తున్న లారీ జూపల్లి సమీపంలో అదుపుతప్పి రోడ్డుకు రక్షణగా ఉన్న ఇనుప ర్యాంపును ఢీ కొట్టి రోడ్డుపై అడ్డంగా పడింది. లారీ డ్రైవర్ శైలేష్ స్వామికి స్వల్పంగా గాయాలయ్యాయి. లారీలో ఉన్న ఐరన్ రాడ్డు చెల్ల చెదురుగా రోడ్డుపై పడ్డాయి. లారీ ముందు వెళ్తున్న ఆటో వెనక భాగంలో ఇనుప ర్యాంపు ఎగిరి వచ్చి పడడంతో ఆటో వెనక భాగం ధ్వంసం అయింది. అందులో ప్రయాణిస్తున్న అంజయ్యకు ఎడమ చేతి విరిగింది. మరో ఇద్దరికి సల్ప గాయాలు అయ్యాయి. గాయాలు అయిన వారిని అంబులెన్సులో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ రోడ్డుకు అడ్డంగా పడడంతో కల్వకుర్తి, దేవరకొండ వైపు కిలోమీటరు మేర వాహనాల రాకపోకలు నిలిచాయి. పోలీసులు, స్థానికులు రెండు గంటల పాటు శ్రమించి ఎక్సకవేటర్ సహాయంతో లారీని పక్కకు తొలగించారు. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగకుండా చేశారు. ఆటో డ్రైవర్ లోకిలాల్ నాయక్ పిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శంషోద్దీన్ తెలిపారు.

## ఆయుష్మాన్ ఆస్పత్రిని ప్రారంభించిన మాజీ రాజ్యసభ సభ్యుడు



అడ్డాకుల, మేజర్ న్యూస్ : అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ ఎల్లా గౌడ్ కుమారుడు డాక్టర్ జీవీకే ఆర్ గౌడ్ హైదరాబాదులోని వనస్థలిపురంలో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆస్పత్రిని మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి లు ఆదివారం ఐసీయూ విభాగం, మెడికల్ విభాగాలను ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో ఎల్ల గౌడ్ కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకుపోవాలి




**▸▸ బలంగా ప్రజల్లోకి సంక్షేమ పథకాలు తీసుకుపోవాలి**

**▸▸ మాట మార్చలేదు ఇచ్చిన మాట తప్పలేదు**

**▸▸ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్,మేజర్ న్యూస్: సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకుపోవాలి అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఎఐసిసి ఆదేశాల మేరకు జై బాపు, జై భీం , జై సంవిధాన్ కార్యక్రమానికి ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్.చల్లా వంశీచంద్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి14 నెలలు అవుతోందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, రెండు దఫాలుగా రైతు భరోసా ఇవ్వడమే కాకుండా, భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని , అర్హులైన ప్రతి లబ్ధిదారునికి గృహాజ్యోతి పథకం కింద ఉచితంగా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ తో పాటుగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుంది అని ఈ విషయాన్ని ప్రజలకు అర్థం అయ్యే విధంగా వివరించాలని, ఇందిరమ్మ ఇండ్లు పథకం గురించి అలాగే రాజీవ్ యువ వికాసం పథకం గురించి ప్రజల్లోకి బలంగా తీసుకు పోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంత బాగా లేకపోయినా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి అప్పుల కుప్పగా మార్చినా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పలేదు, మాట మార్చలేదని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ సతీష్, , రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మిథున్ రెడ్డి, మారేపల్లి సురేందర్ రెడ్డి, సిజె బెనహార్, అవేజ్, అజ్మత్ అలి, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, ఐఎన్టీయుసి రాములు యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్, లింగం నాయక్, ఏర్పుల నాగరాజు, జహీర్, లీడర్ రఘు, దాసరి సామ్యూల్, రామచంద్రయ్య, నవనీత, ఎం.ప్రవీణ్, రియాజ్, పులిజాల రవికిరణ్, అబ్దుల్ హక్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి టెన్ని కాయిట్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక




మహబూబ్ నగర్, మేజర్ న్యూస్: ఒడిశా రాష్ట్రం లోని భువనేశ్వర్ లో ఈ నెల 25 నుంచి 29 వరకు జరిగే జాతీయ స్థాయి సీనియర్ టెన్ని కాయిట్ పోటీలకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ నెల 15 నుంచి 17 వరకు మూడు రోజుల పాటు హన్మకొండ లో జరిగిన రాష్ట్ర స్థాయి సీనియర్ టెన్ని కాయిట్ పోటీల్లో మహబూబ్ నగర్ జిల్లా జట్టు నుంచి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు యాసిన్, సుజాయిత్, మమత, జాహ్నవి, శ్రీనిధి లు ప్రతిభను చాటి జాతీయ స్థాయి సీనియర్ టెన్ని కాయిట్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 25 నుంచి 29 వ తేదీ వరకు ఒడిశా రాష్ట్రం లోని భువనేశ్వర్ లో జరిగే సీనియర్ టెన్ని కాయిట్ పోటీలలో జిల్లా క్రీడా కారులు పాల్గొనేందుకు మహబూబ్ నగర్ నుంచి ఆదివారం బయలు దేరి వెళ్లారు. జాతీయ స్థాయి సీనియర్ టెన్ని కాయిట్ పోటీలకు ఎంపికైన సదరు క్రీడాకారులను జిల్లా టెన్ని కాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ డాక్టర్ అంబటి నటరాజ్, ప్రధాన కార్యదర్శి వడెన్న, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అశ్విని చంద్రశేఖర్ లు ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయి టెన్ని కాయిట్ పోటీల్లో ప్రతిభను చాటి జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని ఈ సందర్భంగా వారు క్రీడాకారులను ఆశీర్వదించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పేద ప్రజలకు ఇండ్లు మంజూరు

**▸▸ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ప్రజలను మోసం చేసింది ▸▸ బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కాంగ్రెస్ మిత్తిలు కట్టుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది ▸▸ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్న సీఎం ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం ▸▸ దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి**





చిన్నచింతకుంట( కౌకుంట్ల )మేజర్ న్యూస్ :బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం మిత్తిలు కట్టుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు కౌకుంట్ల మండలం తిరుమలాపూర్ గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే .జి. మధుసూదన్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు ఇండ్లు ఇస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే జియంఆర్ కు జీవితాంతం రుణపడి ఉంటామని తెలియజేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు. తిర్మల గ్రామంలో 2 కోట్ల 80 లక్షలతో మంజూరైన 56 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి తంగేళ్ల లక్ష్మి, వెంకటమ్మ, కురుమక్క, వడ్డె కురుమూర్తి, గార్ల ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తిలు కట్టుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తిరుమలాపూర్ గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మాయమాటలు చెప్పి రెండుసార్లు ప్రజల మోసం చేసిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు పేద ప్రజల కు ఇండ్లు మంజూరు చేయడమే కాకా నేడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, భూమి ఉన్న రైతులకు రైతు భరోసా, భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా సంవత్సరానికి 12000/- రూపాయలు అందిస్తున్నామని అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇస్తామని తెలియజేశారు.

గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మాయమాటలు చెప్పి రెండుసార్లు ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడమే కాక ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆనంతరం సీసీ రోడ్ల నిర్మాణాలకు నిర్వహించిన భూమి పూజ లో ఎమ్మెల్యే పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో పిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప మాజీ సర్పంచ్ పంతులు సత్తన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దుల మధుసూదన్ రెడ్డి అనిల్ రెడ్డి ధనుంజయ్ గూడూరు శేఖర్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

# సాయి నగర్‌లో మురికి కంపు

**ఆగ్రహంతో కాలనీవాసులు**



అచ్చంపేట మేజర్ న్యూస్ : అచ్చంపేట మున్సిపల్ పరిధిలో గల రెండవ వార్డ్ సాయి నగర్ కాలనీలో హెచ్పి పెట్రోల్ బంక్ వెనకాల మోరి చిన్నగా ఉండటం వల్ల ప్లాస్టిక్ మరియు వ్యర్థ పదార్థాలతో పేరుకుపోయి మురికి కంపు వాసన వెదజల్లుతుంది. వాటితో ఆ దుర్వాసన భరించలేక కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన చెందుతున్నారు. చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధంతో పాటు దోమల బెడద ఎక్కువ అయిందని కాలనీవాసులు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి కాల్వను శుభ్రం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.